మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

కొనసాగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల రీలే దీక్ష

నలుపు రంగు వస్త్రాలతో మోకాళ్ల పై కూర్చొని నిరసన

జనగామ చౌరస్తా, డిసెంబర్ 28 : సమగ్ర శిక్ష ఉద్యోగులను (ఎస్ఎస్ఏ) రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 19వ రోజుకు చేరాయి. శనివారం దీక్ష శిబిరం వద్ద ఎస్ఎస్ఏ ఉద్యోగులు నలుపు రంగు వస్త్రాలు ధరించి మోకాళ్లపై కూర్చొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎస్ఎస్ఏ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని కోరారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సీఎం రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఎస్ఎస్ఏ ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివారం కలెక్టరేట్ ఎదుట బోనాలతో వంట వార్పు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరి రమేశ్, ప్రధాన కార్యదర్శి బైరగోని దయాకర్ గౌడ్, కోశాధికారి గోలి రవీందర్‌రెడ్డి, గోరంట్ల యాదగిరి, రాజ్‌కుమార్, రొయ్యల రాజు, తరేశ్, కిషన్, మధు, అన్నపూర్ణ, రాధిక, మహాలక్ష్మి, సునీత, రాణి, సోని, దీనామణి పాల్గొన్నారు.

నేడు జిల్లాలో హైకోర్టు జడ్జి పర్యటన

లింగాలఘనపురం, డిసెంబర్ 28 : హైకోర్టు జడ్జి నామవరపు రాజేశ్వర్‌రావు ఆదివారం జిల్లాలో పర్యటిస్తారని హైకోర్టు రిజిస్ట్రార్ శ్రీధర్‌రావు తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన జిల్లా కలెక్టర్‌కు సమాచారం అందించారు. ఆదివారం ఉదయం 8 గంటలకు లింగాలఘనపురం మండలం జీడికల్‌కు రాజేశ్వర్‌రావు చేరుకుంటారన్నారు. అనంతరం పాలకుర్తిలోని సోమేశ్వరాలయం, బమ్మెరలో పోతన మెమోరియల్, వల్మిడిలోని రామాలయాన్ని సందర్శిస్తారని తెలిపారు.

ఉప్పుగల్లులో అభ్యసన కార్డులను తల్లిదండ్రులకు ఇస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన విద్య

జఫర్‌గఢ్, డిసెంబర్ 28 : అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు అంగన్‌వాడీ టీచర్లు తెలిపారు. శనివారం ఐసీడీఎస్ కూనూరు సెక్టార్ పరిధిలోని కూనూరు, రఘునాథపల్లి, ఉప్పుగల్లు, కోనాయిచలం, తిడుగు, సాగరం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యపై చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. చిన్నారులకు అందించే పూర్వ ప్రాథమిక విద్యను వారికి వివరించారు. చిన్నారుల అభ్యసనా సామర్థ్యాలను తెలిపే అభివృద్ధి కార్డులను తల్లిదండ్రులకు అందించారు. అంగన్‌వాడీ టీచర్లు ఎన్ సరస్వతి, గుండె సుగుణ, గీతారాణి, ఉపేంద్ర, సునీత, మంజుల, సుజాత, రజిత, అనిత, కవిత, చిత్రదేవి, శివాని, ఎస్తేరా, భాగ్యలక్ష్మి, విజయరాణి, నిర్మల పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్ : మండల కేంద్రంలోని 6వ అంగన్‌వాడీ కేంద్రం, నమిలిగొండలోని 1వ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ప్రీ స్కూల్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసంతో పాటు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి గ్రామ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ బహుమతులను అందజేశారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు మునిగల రాణి, పులి రజిత మాట్లాడుతూ చిన్నారులకు ఆటపాటలతో విద్యనందిస్తున్నామని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ప్రాముఖ్యతను వివరించడంతోపాటు పౌష్టికాహారం ఇస్తున్నామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎలక్ట్రిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

అర్జెంటుగా కావలెను

★మీ జిల్లాలోని మాకు ఉన్న కంపెనీలలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్ స్త్రీ/పు అర్జెంటుగా కావలెను. రూము, భోజనం ఫ్రీ. Q: 7-డిగ్రీ, జీ॥ 16 వేల నుంచి 18 వేలు. యూనిఫామ్/డ్రెస్‌కోడ్/ఐడి కార్డు కోసం 3600/- చెల్లించాలి. వెంటనే సంప్రదించండి. సెల్ : 9701768362.
NT-326630

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

కలెక్టరేట్ ఎదుట జీపీ ఉద్యోగుల ఆందోళన

- పెండింగ్ వేతనాలు చెల్లించాలి
- ఉద్యోగులు, కార్మికులను క్రమబద్ధీకరించాలని డిమాండ్

కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు

జనగామ చౌరస్తా, డిసెంబర్ 28 : గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం జిల్లా కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్‌కేవీ, సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పంచాయతీ సిబ్బందికి ఏడు నెలల నుంచి రావాల్సిన వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సిబ్బందిని రెగ్యులరైజ్ చేయడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాదబీమా, గ్రాట్యూటీ సౌకర్యాలు కల్పించాలని కోరారు. 2వ పీఆర్సీ పరిధిలోకి జీపీ సిబ్బందిని తీసుకురావాలని సూచించారు. గ్రామాల్లో కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. జీవో 15ను సవరిస్తూ మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, విలేజ్ వాటర్ అసిస్టెంట్‌గా నియమిస్తున్న సిబ్బందికి సీనియార్టిని పరిగణలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి చెందిన సిబ్బంది కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ప్రమాద బీమా కల్పించడంతో పాటు ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా ప్రజల అవసరాల ప్రాతిపదికన కొత్తగా కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జేఏసీ జిల్లా కన్వీనర్ పగిడిపల్లి మల్లేశ్, బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు మల్లాచారి, సీఐటీయూ అధ్యక్షుడు బత్తిని వెంకన్న, కార్యదర్శి నారోజు రాంచందర్, కోశాధికారి బస్వ రాంచందర్, సభ్యుడు వేల్పుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న జానపద కళాకారులు

జానపద కళాకారుడు శ్రీనివాస్‌కు సన్మానం

రఘునాథపల్లి, డిసెంబర్ 28: తెలంగాణ జానపద కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీడికంటి శ్రీనివాస్‌ను హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శనివారం ఘనంగా సన్మానించారు. మండలంలోని వెల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ జానపద కళల ద్వారా ప్రజలను చైతన్యపర్చడంతోపాటు సామాజిక సేవపై ప్రదర్శనలిచ్చారు. ఈ నేపథ్యంలో శ్రీనివాస్‌ను జానపద కళాకారుల సంఘం గుర్తించి సత్కరించిందని పలువురు తెలిపారు.

మతోన్మాద బీజేపీ విధానాలపై ప్రజలు ఉద్యమించాలి

సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు గొల్లపల్లి నాగయ్య

మహాసభలో మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు నాగయ్య

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 28 : భారతదేశ అస్తిత్వంపై దాడి చేస్తున్న బీజేపీ మతోన్మాద విధానాలపై వామపక్ష పార్టీలతో కలిసి ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు గొల్లపల్లి నాగయ్య పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా మహాసభల్లో భాగంగా రెండో రోజు శనివారం డివిజన్ కేంద్రంలోని మా గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో వచ్చిన నాటి నుంచి ఉపాధి హామీ పథకానికి నిధుల కేటాయింపులో కోత విధిస్తున్నదన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన ప్రధాని మోదీ ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తూ నిరుద్యోగులను పెంచుతున్నారని ఆయన విమర్శించారు. దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా వాటిని నియంత్రించకుండా కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ఇస్తున్నారని నాగయ్య ఆరోపించారు. కార్మికులు, రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను తీసుకొస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలంటే స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని, పంటలకు గిట్టుబాటు ధరలు అందించాలని డిమాండ్ చేశారు. రైతాంగ రక్షణ కోసం రుణ విమోచన చట్టం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎంరాష్ట్ర నాయకుడు ఎండి అబ్బాస్, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, కోడేపాక యాకయ్య, సింగారపు రమేశ్, నాయకులు బానోత్ ధర్మభిక్షం, అజ్మీర సురేశ్ నాయక్, మాచర్ల సారయ్య, సౌందర్య, సుమ తదితరులు పాల్గొన్నారు.

కంచనపల్లి విద్యార్థికి మేవార్ యూనివర్సిటీ డాక్టరేట్

డాక్టరేట్ పట్టాను అందుకుంటున్న సోమాజీ

రఘునాథపల్లి, డిసెంబర్ 28 : మండలంలోని కంచనపల్లి శివారు దోనబండ (కమలాపూర్)కు చెందిన లడే మోతమ్మ-కొమురయ్య దంపతులు కుమారుడు లడే సోమాజీ రాజస్థాన్ రాష్ట్రంలోని మేవార్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ సాధించాడు. రసాయన శాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తి చేసి పట్టాను అందుకున్నాడు. సోమాజీ కంచనపల్లిలోని ప్రభుత్వ పాఠశాలకు సుమారు 5కిలో మీటర్ల దూరం కాలినడకన వచ్చి 10వ తరగతి వరకు చదువుకున్నాడు. పార్ట్ టైం జాబ్ చేస్తూ జనగామలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపీసీ కోర్సులో కళాశాలలో ప్రథమ స్థానం సాధించాడు. న్యూ గవర్నమెంట్ ఖైరతాబాద్ లో డిగ్రీ పూర్తి చేశాడు. డిగ్రీలో వివాహం చేసుకొని కుటుంబ భాద్యతలు నిర్వహిస్తూ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) వరంగల్ నుంచి రసాయన శాస్త్రం మాస్టర్స్ పూర్తిచేశారు. అనంతరం రాజస్థాన్ రాష్ట్రం మేవార్ విశ్వవిద్యాలయంలో రసాయన శాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తి చేసి విశ్వవిద్యాలయం చైర్‌పర్సన్ డాక్టర్ అశోక్ కుమార్ గాడియ చేతుల మీదుగా ఈనెల 21న డాక్టరేట్ పట్టా అందుకున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు.

రేపు జనగామలో మాదిగ, ఉప కులాల చర్చా వేదిక

జనగామ చౌరస్తా, డిసెంబర్ 28 : జనగామ జిల్లా కేంద్రంలోని విజయ ఫంక్షన్ హాల్లో సోమవారం ఉదయం 10 గంటలకు ఎస్సీల ఏ, బీ, సీ, డీ వర్గీకరణ అంశంపై మాదిగ, ఉప కులాలతో చర్చా వేదిక నిర్వహిస్తున్నట్లు ఐక్యవేదిక ప్రతినిధి ఉడుగుల సాగర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటనలో విడుదల చేశారు. రాజ్యాంగబద్ధంగా మాదిగ, ఉప కులాలకు దక్కాల్సిన రిజర్వేషన్ల వాటా విషయంలో జరుగుతున్న అన్యాయంపై వివరించాలన్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మేధావులు, ఉద్యోగులు, రాజకీయ, ప్రజా సంఘాల ప్రతినిధులు, మహిళలు, విద్యార్థులు హాజరై తమ విలువైన సలహాలు, సూచనలు అందించాలని ఆయన కోరారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, డిసెంబర్ 28 : జనగామ ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాలలో కామర్స్, పొలిటికల్ సైన్స్ సబ్జెక్టులను బోధించడానికి రెండు అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు శనివారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు నేటి నుంచి డిసెంబర్ 31వ తేదీ సా యంత్రం 4 గంటలలోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులు బోధించడానికి పీజీ కోర్సు లో 55 శాతం మార్కులతో (ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం) పాసై ఉండాలని సూచించారు. నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హత కలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు జనవరి 2వ తేదీన ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.

విద్యారంగ పరిరక్షణ, విద్యార్థుల అభ్యున్నతి కోసం పోరాటం

యూటీఎఫ్ మహాసభలకు వెళ్తున్న ఉపాధ్యాయులు

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 28 : ప్రభుత్వ రంగంలో విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యార్థుల అభ్యున్నతి కోసం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పోరాటం చేస్తుందని యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ అన్నారు. శనివారం నుంచి నల్లగొండలో జరుగుతున్న యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలకు మండలం నుంచి యూటీఎఫ్ బాధ్యులు, ఉపాధ్యాయులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా జయప్రకాశ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏపీ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అర్ధ శతాబ్దం పూర్తి చేసుకుని స్వర్ణోత్సవాలు జరుపుకుంటోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తోందన్నారు. రాష్ట్ర మహాసభలు నల్గొండలో మూడు రోజులు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు బాలకృష్ణ, బానోత్ వసంత్ నాయక్, కోశాధికారి చిక్కుడు శ్రీనివాస్, తోట వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి నీలకంఠం, మాజీ కోశాధికారి తాడూరి సుధాకర్, పిట్టల మహేందర్, మండల శాఖ అధ్యక్షుడు కోరుకొప్పుల రాజు, యాతం రమేశ్ పాల్గొన్నారు.

హోరా హోరీగా రాష్ట్ర స్థాయి జూనియర్ కబడ్డీ పోటీలు

జనగామలో జరుగుతున్న పోటీల్లో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

జనగామ చౌరస్తా, డిసెంబర్ 28 : జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ స్కూల్ మైదానంలో 50వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాయ్స్ కబడ్డీ పోటీలు హోరా హోరీగా కొనసాగుతున్నాయి. రెండో రోజు శనివారం కరీంనగర్ (విన్నర్) వర్సెస్ కామారెడ్డి, సూర్యాపేట (వి) వర్సెస్ సిద్దిపేట, జనగామ (వి) వర్సెస్ హైదరాబాద్, రంగారెడ్డి (వి) వర్సెస్ యాదాద్రి భువనగిరి, నల్గొండ వర్సెస్ భద్రాద్రి కొత్తగూడెం (వి), గద్వాల్ (వి) వర్సెస్ ఆదిలాబాద్, మెదక్ వర్సెస్ నారాయణపేట్ (వి), వరంగల్ వర్సెస్ పెద్దపల్లి (వి), హనుమకొండ (వి) వర్సెస్ జగిత్యాల, ఆసిఫాబాద్ వర్సెస్ మహబూబాబాద్ (వి) జిల్లా టీమ్‌లకు లీగ్ అవుట్ మ్యాచ్‌లు నిర్వహించారు. ఆదివారం ఉదయం కూడా పలు జిల్లాల టీమ్‌లకు లీగ్ మ్యాచ్‌లు నిర్వహించి, సాయంత్రం 'నాక్ ఔట్' మ్యాచ్‌లు ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం నిర్వహించిన పోటీలకు ముఖ్య అతిథిగా జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ వై కుమార్ గౌడ్, అధ్యక్షుడు పోగుల సారంగపాణి, కార్యదర్శి తోటకూరి గట్టయ్య, కోశాధికారి ఏదునూరి ఉప్పలయ్య, మెంబర్ మంద రమేశ్, పీడీలు తోటకూరి వెంకటేశ్వర్లు, పోగుల నరేందర్, పాలకుర్తి శ్రీకాంత్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

సంతాపం తెలుపుతున్న నాయకులు

మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ శ్రేణుల పరామర్శ

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 28 : మండలంలోని ఇప్పగూడేనికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకుడు దైద యాకూబ్ (70) శనివారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ మారపాక రవి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కనకం గణేశ్, గుండె మల్లేశం, లక్కాకుల జగన్, కుమార్, గడ్డమీది వెంకటస్వామి పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

13 తులాల బంగారం, 40 తులాల వెండి స్వాధీనం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ రాజమహేంద్రనాయక్

పాలకుర్తి, డిసెంబర్ 28: మండల కేంద్రంలోని ఒకరి ఇంట్లో చోరీ చేసి బంగారు, వెండి ఆభరణాలతోపాటు నగదు అపహరించిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. దీనికి సంబంధించిన వివరాలను జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. డీసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వావిలాలకు చెందిన కరణం సాయికుమార్ దొంగతనాలు చేయడమే వృత్తిగా ఎంచుకున్నాడు. గత సెప్టెంబర్‌లో జైలు నుంచి ఇతడు విడుదలై ఈ నెల 18వ తేదీన పాలకుర్తిలోని చారగొండ్ల మల్లయ్య కాలనీలో నివాసముటున్న ప్రభుత్వ ఉద్యోగి బోడ లలిత ఇంట్లో రాత్రి వేళ తాళం పగులగొట్టి చొరబడ్డాడు. బంగారం వెండి నగలతో పాటు నగదును దొంగిలించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, సీఐ గట్ల మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసి విచారణ వేగవంతం చేశారు. శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా ఆదుపులోకి తీసుకున్నారు. నిందితుడి నుంచి 13 తులాల బంగారం, 40 తు లాల వెండి స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించామని రాజమహేంద్రనాయక్ తెలిపారు. నిందితుడు సాయికుమార్‌పై లింగాల ఘనపురం, వరంగల్ రూరల్ జిల్లా రాయపర్తి, మేడ్చల్ జిల్లా జవహర్ నగర్, మేడిపల్లి, కీసర, పోలీస్‌స్టేషన్లలో దొంగతనం కేసులు నమోదైనట్లు వెల్లడించారు. పాలకుర్తిలో చోరీ జరిగిన పది రోజుల్లో పోలీసులు కేసు చేధించడం అభినందనీయమన్నారు. కేసు చేధించిన వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, సీఐ గట్ల మ హేందర్‌రెడ్డి, ఎస్సై దూలం పవన్‌కుమార్, మేకల లింగారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, కానిస్టేబుల్స్ వాకిడి రాజుకుమార్, సూర్యప్రకాశ్‌ను డీసీపీ అభినందించారు. వ్యా పారులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఆర్థికంగా ఉన్నవారు తమ ఇళ్ల ముందు సీసీ కెమెరాలను ఏ ర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి.

మన్మోహన్‌సింగ్‌తోనే ఆర్థిక వ్యవస్థ బలోపేతం

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 28 : ప్రపంచంలోనే భారతదేశం గొప్ప ఆర్థిక శక్తిగా ఎదగడానికి దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చేపట్టిన సంస్కరణలే కారణమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కడియం శ్రీహరి మాట్లాడుతూ నిజాయితీకి మారు పేరు మన్మోహన్ సింగ్ అన్నారు. దేశంలో ఉపాధిహామీ, సమాచార, విద్యా హక్కు చట్టాలను తీసుకొచ్చిన గొప్ప ఆర్థికవేత్త మన్మోహన్‌సింగ్ అన్నారు. ఇలాంటి మహనీయుడికి కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డు ప్రకటించాలని ఆయన కోరారు. మన్మోహన్‌సింగ్ కృషితోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు, మార్కెట్ చైర్‌పర్సన్ లావణ్యా శిరీష్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి, నాయకులు నరేందర్‌రెడ్డి, బెలిదె వెంకన్న, నాయకులు ఇల్లందుల విజయ్, రాపోలు చరణ్ పాల్గొన్నారు.

మోడల్ కాలనీ వాసుల నివాళి

స్టేషన్‌ఘన్‌పూర్‌లోని మోడల్ కాలనీ వాసులు మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు నివాళులర్పించారు. కాలనీ అధ్యక్షుడు అక్కనపల్లి అంజయ్య ఆధ్వర్యంలో మన్మోహన్‌సింగ్ చిత్రపటం వద్ద పూలమాలలు వేసిన కొవ్వొత్తులు వెలిగించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో హీరాసింగ్, సుందర్‌సింగ్, ఏదునూరి రమేశ్, అక్కనపల్లి సాయి, అమరేందర్ రెడ్డి, రాజన్న, రాకేశ్, సతీశ్, శ్రీధర్, యాకరాజు, రామలక్ష్మణులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఈజీఎస్ పీడీ చంద్రశేఖర్

ఉపాధిహామీ పనుల్లో అవినీతి లేకుండా చూడాలి

రఘునాథపల్లి, డిసెంబరు 28: ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు లేకుండా చూడాలని ఈజీఎస్ అడిషనల్ పీడీ చంద్రశేఖర్ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 2023 ఏప్రిల్ 1వ తేదీ నుంచి గత మార్చి 31వ తేదీ వరకు చేపట్టిన పనులను వివరించారు. ఉపాధి హామీ కూలీలకు రూ.6,04,17,212 చెల్లించారని తెలిపారు. ఇందులో మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.38,20,536 ఖర్చు చేశారన్నారు. 12 నెలలకు గాను రూ.6,79,27,748 ఖర్చు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎస్ఆర్పీ మౌనిక, విజిలెన్స్ అసిస్టెంట్ మేనేజర్ సంధ్య. అంబుడ్స్‌మెన్ రాజు పాల్గొన్నారు..

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా ఉండాలి

పాలకుర్తిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న పింకేశ్ కుమార్

పాలకుర్తి డిసెంబర్ 28: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పారదర్శకంగా చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫర్మర్ పింకేశ్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీ